క్లుప్తంగా

భవిత కేంద్రం పరిశీలన

చిట్యాల : పట్టణంలోని భవిత విద్యా వనరుల కేంద్రాన్ని శుక్రవారం డిస్ట్రిక్ స్పెషల్ ఎడ్యుకేషన్ కో ఆర్డినేటర్ వంగూరి వీరయ్య పరిశీలించారు. కేంద్రంలోని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ప్రత్యేక విద్యా బోధకులు బోయ శ్రీనివాసులు, సరిత, వరలక్ష్మి, జాన్‌కిశోర్, ప్రవల్లిక పాల్గొన్నారు.

14న జీఎంపీఎస్ జిల్లా మహాసదస్సు

చిట్యాల : నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న జీఎంపీఎస్(గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం) జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య కోరారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో జిల్లా సదస్సు ప్రచార కరపత్రాలను ఆయన విడుదల చేసి మాట్లాడారు. సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్, మెట్టు చంద్రయ్య, అందే చందు, మెట్టు నాగరాజు, మెట్టు యాదమ్మ, బూడిద రాములమ్మ, మెట్టు స్వరూప, యాదమ్మ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం


క్రికెట్ ఆడుతున్న తండు సైదులుగౌడ్

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని దర్వేశిపురం గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తండు సైదులుగౌడ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిల్లుట్ల శివరాం, కొమ్మగోని వెంకట్‌గౌడ్, చింతల విజయ్, చెనగోని నగేష్, కత్తి పరమేష్, రాయల్ వెంకన్న, మహేష్, కృష్ణ, దశరథ, గిరి, రాజు పాల్గొన్నారు.

పలకలు, పండ్లు పంపిణీ

శాలిగౌరారం : మండలంలోని అడ్లూరు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నాయకులు వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం అడ్లూరు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పండ్లు అందజేశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, పండ్లు పంపిణీ చేశారు. గ్రామంలో మొక్కలు నాటి సుమారు 600 మందికి అన్నదానం చేశారు. స్థానిక సర్పంచ్ బోడ నర్సయ్య, బిల్లకంటి శ్రీను, నల్లగొండ వెంకన్న, శ్రీను, దొనకొండ అంజయ్య, బోలె వినోద్, మాద వెంకన్న, కట్టగూరు నాగరాజు, నరేశ్, కొప్పు సైదులు, దాసరి అవిలయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం మృతికి ఎమ్మెల్యే సంతాపం

మునుగోడు : మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ హెచ్.ఎం చొల్లేటి పరందాములు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, రావిగూడెం సర్పంచ్ గుర్రం సత్యం ఉన్నారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్ : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన దాసరి ఎల్లయ్య కుటుంబానికి శుక్రవారం నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో రూ.2 లక్షల బీఆర్‌ఎస్ బీమా చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించి పార్టీ ఆదుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి సంజయ్, ఉప సర్పంచ్ గాదగోని సుజాతమురళి, భాస్కర్ రెడ్డి, శ్రీను ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ


మెటీరియల్ అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మునుగోడు : మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణితం స్టడీ మెటీరియల్ శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ షకీణ అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న పుస్తకాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, పీఆర్‌ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు చెల్లం పాండురంగారావు, ప్రముఖ రచయిత, గాయకుడు కస్తాల వెంకన్న, చంద్రిక, రేహాన్, జ్యోతి, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధర తగ్గించాలని నిరసన


మునుగోడు : నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


నకిరేకల్ : కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : వంట గ్యాస్ సిలిండర్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి పేదోళ్ల కడుపు కొడుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో భంగపాటు తప్పదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గ్యాస్ సిలిండర్ ధర పెంపును నిరసిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, మహిళలతో కలిసి నకిరేకల్‌లో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెంచిన ధరలపై కేంద్రం దిగి వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల సోమన్న, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, వివిధ మండలాల జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మీనగేష్, బలరాం, బొప్పని స్వర్ణలత, పున్న లక్ష్మీ, ఎంపీపీలు జ్యోతి, సునీత, నకిరేకల్, చిట్యాల మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఆయా మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, ఆవుల లింగయ్య, కరుణాకర్‌రెడ్డి, ఏడుకొండలు, మారం వెంకట్‌రెడ్డి, మందడి ఉదయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలపై భారం మోపుతున్న బీజేపీ

మునుగోడు : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అదానీ, అంబానీలకు కొమ్ముకాస్తూ, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి పేదలపై మోయలేని భారం మోపుతోందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధర పెంచడాన్ని నిరసిస్తూ శుక్రవారం మునుగోడులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఇంధన ధరలు పెంచి పేదలపై ఆర్థిక భారం మోపుతోందన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తంరెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, భవనం శ్రీనివాస్‌రెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, సర్పంచ్‌లు గుర్రం సత్యం, కంచి జ్యోతి, బొజ్జ సుజాతశ్రీను, నకరకంటి పద్మయాదయ్య, పంతంగి పద్మస్వామి, ఎంపీటీసీ విజయలక్ష్మిసైదులు, బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, నిర్మలయాదయ్య, వెంకటమ్మ, పాల్గొన్నారు.

వంట గ్యాస్ ధర తగ్గించాలి

చండూరు : కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ చండూరు మండల కేంద్రంలో రోడ్డుపై బీఆర్‌ఎస్ నాయకులు కట్టెల పొయ్యిపై వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, ఎంపీపీ పల్లె కళ్యాణి, బీఆర్‌ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, భూతరాజు దశరథ, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, ఉజ్జిని అనిల్‌రావు, పెద్దగాని వెంకన్న, నల్లగంటి మల్లేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు పెండ్యాల గీత, సర్పంచు చొప్పరి అనురాధ, ఎంపీటీసీ మంగమ్మ తదితరులు ఉన్నారు.


నాంపల్లిలో..


చండూరు : వంటావార్పు చేస్తున్న నాయకులు

గట్టుప్పలలో ..

గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ గట్టుప్పల మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచులు ఇడెం రోజా, వీరమళ్ళ శ్రీశైలం, మాదగాని శంకర్, ఎంపీటీసీలు అవ్వారి గీతాశ్రీనివాస్, గొరిగె సత్తయ్య, బంతిలాల్, బండారు చంద్రయ్య, మండలి కృష్ణ, చెరుపల్లి ఆంజనేయులు, పున్న కిశోర్, రమేష్‌నేత, లింగయ్య, భీమగాని యాదయ్య, కర్నాటి అబ్బయ్య, మాదగాని వెంకటేశం, దీపిక, నాగమణి, సుమలత, సందీప్ తదితరులు ఉన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం

శాలిగౌరారం : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, వైస్‌ఎంపీపీ కందుల అనిత, శాలిగౌరారం, రామగిరి, తిరుమలరాయునిగూడెం సర్పంచ్‌లు బట్ట హరిత, బండారు శంకర్, గొర వీరయ్య, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు తదతరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా

నాంపల్లి : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో ధర్నా, వంటావార్పు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, మండల మహిళా అధ్యక్షురాలు కొరే ప్రమీళ, రైతు బంధు మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, శీలం జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు మునగాల సుధాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌సాగర్, నాగులవంచ శ్రీలత, ఎంపీటీసీలు అన్నెపాక సరిత, బెక్కం రమేష్, యాదయ్య, బెల్లి సత్తయ్య, గౌరీకిరణ్, యాదగిరి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

మర్రిగూడ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు మండల కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సర్పంచ్ నల్ల యాదయ్య, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ తోపాటు నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని శివన్నగూడలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు మహిళలు ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మైల సత్తయ్య, కొమ్ము భిక్షమయ్య, గోల్కొండ రాధమ్మ, ఉరిపక్క సువర్ణ, గిరి అలివేలు, ఉరిపక్క వెంకటయ్య, కటికల భారతమ్మ, సత్తమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.


గట్టుప్పల మండల కేంద్రంలో రోడ్డుపై వంట చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


శాలిగౌరారంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మర్రిగూడ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

స్వాతంత్య్ర సమరయోధుడు పద్మారెడ్డికి నివాళి

కట్టంగూర్ : మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు గోదల పద్మారెడ్డి 31వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పద్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, గద్దపాటి లింగయ్య, ఈదయ్య, గోదల కృష్ణారెడ్డి, గద్దపాటి దాసు, లింగమ్మ, నర్సమ్మ, రాములమ్మ, పాపమ్మ, ఎల్లమ్మ ఉన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

నల్లగొండ రూరల్ : కనగల్ మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన రవీందర్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చేరి చికిత్స పొందాడు. శుక్రవారం రవీందర్‌ను బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ పరామర్శించి రూ .20వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా బచ్చనగోని ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సైదులు, రాకేష్, కోటేష్, గణేష్, యాదయ్య, అశోక్, క్రాంతి, అర్జున్, నాగరాజు, అనిల్, చంద్రయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

నాంపల్లిలో..

నాంపల్లి : మండలంలోని బండాతిమ్మాపురం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ బుడిగెపాక అంజయ్య కుమారుడు తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడి చికిత్స నిమిత్తం శుక్రవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కలిసి రూ.32 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, కార్యదర్శి పెద్దులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.


నగదు అందజేస్తున్న పిల్లి రామరాజుయాదవ్

తిప్పర్తి బైపాస్ రోడ్డు పనుల సర్వే

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండల కేంద్రంలో బైపాస్ రోడ్డు విస్తరణ పనులకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సర్వే చేశారు. గత సెప్టెంబర్ నెలలో హైవే అథారిటీ అధికారులు రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేశారు. నష్ట పరిహారం పొందిన దానికంటే అదనంగా భూమి కోల్పోతున్నామని కొందరు రైతులు ఆర్డీఓకు ఫిర్యాదుచేశారు. హైవే అథారిటీ అధికారులు మార్కింగ్ చేసిన దాంట్లో తమ సర్వే నంబర్ లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో నల్లగొండ ఆర్డీఓ ఆదేశాల మేరకు నల్లగొండ మిర్యాలగూడ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే అధికారులు బాలాజీనాయక్, మంగ్యానాయక్ నేతృత్వంలో రీ సర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే అధికారి విజయలక్ష్మి, కాకి వీరభద్రారెడ్డి, ఎన్న శ్రీనివాస్‌రెడ్డిలు, రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

పాశం రాంరెడ్డి జన్మదిన వేడుకలు


ర్యాలీలో పాల్గొన్న పాశం రాంరెడ్డి


శుభాకాంక్షలు తెలుపుతున్న గుత్తా , తదితరులు

రామగిరి(నల్లగొండ) : బీఆర్‌ఎస్ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మర్రిగూడలో ఘనంగా జరిగాయి. కార్యకర్తలు భారీ ర్యాలీగా మర్రిగూడలోని ఆయన నివాసానికి చేరుకుని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పాశం రాంరెడ్డికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ శ్రేణులు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే అభివృద్ధి

మునుగోడు : టీడీపీ పరిపాలనలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన మునుగోడులో ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మునుగోడులో కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి టీడీపీ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి మక్కెన అప్పారావు, టీడీపీ నాయకులు రావెల ఆంథోని, లింగయ్య, పార్వతమ్మ, శ్రీకాంత్, షరీఫ్, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సత్తయ్య, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని అన్ని ఖబ్రస్తాన్‌లలో పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేయించాలని కోరుతూ ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ఫహీం, ప్రధాన కార్యదర్శి నవీద్, ఆదిల్, సాజిద్ సహాబ్, ఖమర్‌బాయ్, ఖలీల్, ముస్తాఫా తదితరులు ఉన్నారు.


వినతి పత్రం అందిస్తున్న ముస్లింలు

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి


అభివాదం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలని హాథ్ సే హాథ్ జోడో యాత్ర నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరికృష్ణ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నకిరేకల్‌లో శుక్రవారం ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన నియోజకవర్గ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించే లక్ష్యంతో కార్యకర్తలు పనిచేయాలన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలన్నారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, దైద రవీందర్, పీసీసీ ప్రతినిధులు నకిరేకంటి ఏసుపాదం, సుంకరబోయిన నర్సింహ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ గాజుల సుకన్య, చామల శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, పెద్ది సుక్కయ్య, యాసా కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, రెడ్డిపల్లి సాగర్, జలందర్‌రెడ్డి, ముద్దం విజయ్, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, సర్పంచ్‌కు ఉమ్మడి చెక్ పవర్

కట్టంగూర్ : కట్టంగూర్ మేజర్ గ్రామ పంచాయతీకి ఎంపీడీఓ, సర్పంచ్‌కు ఉమ్మడి చెక్ పవర్‌ను కల్పిస్తూ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో సర్పంచ్ చెనగోని సతీష్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉప సర్పంచ్ అంతటి శ్రీనును పదవి నుంచి తొలగిస్తూ ఇటీవల కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఉప సర్పంచ్ స్థానంలో ఎంపీడీఓకు చెక్ పవర్ కల్పిస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు కాపుగొంటి గోపి, పాడిచేటి శ్రీకాంత్, గోశిక భాగ్యలక్ష్మి, నిమ్మల యాదయ్య, ఐతగోని సునిత, చింతల రష్మి, చెరుకు జ్యోతి తదితరులు ఉన్నారు. ఇదే విషయమై ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చలపతిని సంప్రదించగా వాస్తవమేనని తెలిపారు.

ప్రీతికి న్యాయం చేయాలని కొవ్వొత్తులతో ర్యాలీ


నల్లగొండలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు


కేతేపల్లి లో..

నల్లగొండ : మెడికల్ విద్యార్థిని ప్రీతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్లో శుక్రవారం కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కొండేటి సరిత, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు దాసోజు యాదగిరిచారి, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్, డాక్టర్ వర్షిత్ రెడ్డి, శ్రీదేవి రెడ్డి, నీరజ, విద్యాసాగర్‌రెడ్డి,మహేష్, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళల కొవ్వొత్తుల ర్యాలీ

కేతేపల్లి : వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపం తెలుపుతూ శుక్రవారం కేతేపల్లి మండలకేంద్రంలో పలువురు మహిళలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయితగోని అనిత, తాడోజు లావణ్య నర్సింహాచారి, మంగమ్మ, సమ్మెట విజయలక్ష్మి, కౌసల్య, వెంకటమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ప్రచారం

చిట్యాల : పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి ఉపాధ్యాయులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుంకరి భిక్షంగౌడ్ శుక్రవారం వెలిమినేడు, గుండ్రాంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నారాయణరెడ్డి, బి.రవీందర్‌రెడ్డి, ఫణికుమార్, భాస్కర్‌గౌడ్, వెంకటరమణ, సత్తయ్య, వెంకన్న, శంకర్, భిక్షపతి, శరత్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

శాలిగౌరారం : మండలంలోని తక్కెళ్ళపహాడ్, ఆకారం గ్రామాలకు చెందిన ఇద్దరికిమంజూరైన రూ. 62 వేలు విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎంపీపీ గంట లక్ష్మమ్మ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, వైస్‌ఎంపీపీ కందుల అనిత, శాలిగౌరారం, రామగిరి, తిరుమలరాయునిగూడెం సర్పంచ్‌లు బట్ట హరిత, బండారు శంకర్, గొర వీరయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుజిలాల్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

చిన్నారులకు ఉచితంగా ఇయరింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌లు

నల్లగొండ టౌన్ : ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా స్థానిక రెడ్‌క్రాస్ భవన్ వద్ద గల శ్రావ్య స్పీచ్ అండ్ ఇయరింగ్ సెంటర్లో శుక్రవారం 5 సంవత్సరాలలోపు చిన్నారులకు ఉచితంగా ఇయరింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఆడియాలజిస్ట్ నీలకంఠం సంతోష్ కుమార్ నీలకంఠం రమ్య చిన్నారులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీలకంఠం సంతోష్‌కుమార్ మాట్లాడుతూ 5 సంవత్సరములలోపు చిన్నారుల్లో వినికిడి లోపం ఉన్నట్లయితే వెంటనే స్పీచ్ థెరపీ ఇప్పించినట్లయితే ఫలితం ఉంటుదన్నారు. ఈ సందర్భంగా 30 మంది చిన్నారులకు ఇయరింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన

నల్లగొండ : విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే పీఆర్‌సీ, ఈపీఎఫ్, జీపీఎఫ్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. జేఏసీ చైర్మన్ ఎన్.వెంకటయ్య, కన్వీనర్ ఏ.నాగిరెడ్డి కంపెనీ కో చైర్మన్, సురేశ్ కుమార్, బషీర్, సీహెచ్ రాజు, పి.వెంకటేశ్వర్లు, ఫర్వేజ్, ఊట్కూరు గిరి, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఎ.వెంకటేశం, రాంబాబు, సమ్మి రెడ్డి బాలు, దీప్తి, ఉమ, సంధ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నాంపల్లి : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మండల పరిషత్ నిధుల నుంచి అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ, ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణ పనులకు ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతారవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేషుకుమార్, శీలం జగన్‌మోహన్‌రెడ్డి, కదారి శ్రీశైలం, కార్యదర్శి శంకర్, మహ్మద్ సలీం, కరుణాకర్, భూతం శ్రీను, స్వామి ఉన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

నల్లగొండ టూ టౌన్ : నల్లగొండ పట్టణంలో అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14,600 మంది వరకు దరఖాస్తు చేసుకుంటే 4200 మందిని అర్హులుగా తేల్చారని తెలిపారు. కేసీఆర్ హామీ ప్రకారం నిర్ణీత సమయంలోగా అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల పనులను శుక్రవారం సర్పంచ్ కుమారి ఇడెం రోజాతో కలిసి జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం, మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, నామని గోపాల్, పోరెడ్డి ముత్తిరెడ్డి, పగిళ్ల శంకర్, చిలుకూరి అంజయ్య, కర్నాటి లింగయ్య, రాఘవేంద్ర, రమేష్, సందీప్, పురుషోత్తం పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నకిరేకల్‌లోని సీడీపీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రం నూతన జాతీయ విద్యావిధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక వెంకటేశ్వర్లు, యూనియన్ ప్రతినిధులు, నాగమణి, లక్ష్మీ, ఇందిరా, సుభాషిణి, జయమ్మ, లలిత, లూర్దు మేరి, యాదమ్మ, సూర్యకళ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కట్టంగూర్ : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కల్మెర గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. అనంతరం అధికారులు గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం శంకర్‌బాబు, జిల్లా కోఆర్డినేటర్ ఎండీ మెహినుద్దీన్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చలపతి, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, ఏపీఓ రాంమోహన్, కార్యదర్శులు ఉన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి